## నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికం ఎంప్లాయిస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

**(రిజిష్టర్ నెం.4906)**

**ఆంధ్రప్రదేశ్ సర్కిల్ - విజయవాడ**

**సర్క్యులర్ నెం. 8/2018**

***తేది: 30.12.2018***

**డియర్ కామ్రేడ్స్,**

**సభ్యులకు, కార్యకర్తలకు, నాయకులకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు.**

జిల్లా కార్యదర్శుల సమావేశమునకు రాష్ట్ర నలుమూలల నుండి విచ్చేసిన జిల్లా కార్యదర్శులందరికీ సర్కిల్ యూనియన్ తరుపున స్వాగతం- సుస్వాగతం.

**1) ది: 03.12.2018 నుండి నిరవధిక సమ్మె-చర్చలు-సమ్మె వాయిదా వేయుటకు దారితీసిన పరిస్థితులు:-** కేంద్ర ఎ.యు.ఎ.బి. నాయకులు 4 ప్రధాన డిమాండ్స్‌పై డాట్ సెక్రటరీ మరియు సి.ఎం.డి. - బి.ఎస్.ఎన్.ఎల్. వారికి ది: 03.12.2018 నుండి నిర్వధిక సమ్మె నోటీసు యిచ్చిన విషయం అందరికి తెలియును. ప్రధానంగా 3వ పి.ఆర్.సి. సాధనకు మనము అనేక రకములైన పోరాటాలు చేసి చివరకు నిర్వధిక సమ్మెలోనికి వెళ్ళవలెను అని నిర్ణయం తీసుకొనుట జరిగినది. సమ్మెకు దేశవ్యాప్తంగా ఎ.యు.ఎ.బి. ఆధ్వర్యంలో ఊహకు అందని విధంగా ఏర్పాట్లు చేయుట జరిగినది. అందుకు అనుగుణంగా దేశవ్యాప్తంగా కార్మికులు అందరూ చాలా తీవ్రంగా శ్రమించారు. తత్ఫలితంగా బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ మరియు డాట్‌తో స్పందన వచ్చినది. తదనుగుణంగా బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్, డాట్ మరియు కమ్యూనికేషన్ మంత్రివర్యులతోను చర్చలు జరిగినవి. ఫలితంగా మన డిమాండ్స్‌పై సానుకూలమైన స్పందన వచ్చుట జరిగినది. చర్చలు జరిగిన తీరు మంత్రిగారు స్పందించిన పరిస్థితులు డాట్ వైఖరి మొదలగు అన్ని అంశములను పరిగణలోనికి తీసుకొని చర్చలలో ప్రగతి సానుకూల దృక్పధంలను అనుసరించి మన డిమాండ్స్ పరిష్కారం అగుటకు మార్గము ఏర్పడినది అని భావించి సమ్మెను వాయిదా వేయవలెనని ప్రధాన క్యాదర్శులందరూ సంయుక్తంగా సుదీర్ఘ చర్చలు అనంతరం నిర్ణయించుట జరిగినది. అంతేకాక సమ్మె చేసినను ఇదే రకమైన ఫలితము వచ్చే అవకాశములను దృష్టిలో ఉంచుకొని సమ్మెను ప్రస్తుతానికివాయిదా వెయ్యవలెనని అని నిర్ణయించుట జరిగినది.

**2) 3వ వేతన సవరణ - క్యాబినేట్ నోట్:-** 3వ వేతన సవరణకు సంబంధించిన క్యాబినేట్ నోటును తయారు చేయుటకు కొంత సమయం అవసరం అని మంత్రిగారు చర్చలు సందర్భముగా తెలియజేయుట జరిగినది. ఎందుకనగా 4 జి స్పెక్ట్రమ్ ఎలాట్‌మెంట్ మరియు పెన్షన్ కంట్రిబ్యూన్ బేసిక్ పే పై నిర్ణయం అయిన తరువాత 3వ వేతన సవరణకు సంబంధించిన క్యాబినేట్ నోటు తయారుచేసి క్యాబినేట్‌కు పంపబడును. అప్పుడు బి.ఎస్.ఎన్.ఎల్. ఆర్థిక పరిస్థితులు మెరుగుపడును. తదునుగుణంగా క్యాబినేట్ నోటుకు అనుమతి లభించును. లేనిచో క్యాబినేట్ నోట్ తిరస్కారమునకు గురి అగును. అది చాలా ఇబ్బందికరమైన పరిస్థితి. ఎందుకనగా మన ఆదాయం 40% తగ్గినది. నెలవారి ఖర్చులకు బి.ఎస్.ఎన్.ఎల్. సమస్యలను ఎదుర్కొనుచున్నది. కరంట్ బిల్లులు, కట్టక చాలా సర్కిల్స్‌లో బి.టి.ఎస్.లు ఆగిపోయే పరిస్థితులు మన ముందు ఉన్నవి. పెన్షన్ కంట్రిబ్యూషన్ సమస్య పరిష్కారం అయినచో మనము డాట్‌కు అదనంగా కట్టిన సొమ్ము సంవత్సరమునకు రూ.2200 కోట్లు 2007 నుండి రావలసిన ఉన్నందున క్యాబినేట్ నోటు ఆమోదం పొందుటకు అవకాశం ఉండును. 4జి స్పెక్ట్రమ్ కూడా ఎలాట్ అయినచో సర్వీసెస్‌లో నాణ్యత పెరిగి తద్వారా కస్టమర్ ద్వారా ఆదాయం పెరుగుటకు అవకాశం ఉండును. ఇవి అన్నియు క్యాబినేట్ నోటు ఆమోదం పొందుటకు ప్రధాన అంశములుగా పరిగణించు చున్నందున క్యాబినేట్ నోటు తయారు చేయుటకు డాట్‌కి మరికొంత సమయం ఇవ్వవలెనని భావించుట జరిగినది. సమ్మెను వాయిదా వేయుటకు ఇదియే ప్రధాన అంశము. మిగతా అంశముల యందు సానుకూల వైఖరి ప్రభుత్వం అనుసరించు చున్నట్లు మనకు చర్చల ద్వారా తేటతెల్లడమైనది.

**3) చర్చల అనంతర పరిణామములు :-** సమ్మె నోటీసును పురస్కరించుకొని మంత్రిగారు మనకు కొన్ని నిర్దిష్టమైన హామీలు ఇచ్చుట జరిగినది. దానిని అనుసరించి మన డిమాండ్స్ పరిష్కరించే దిశగా డాట్ ద్వారా చర్యలు తీసుకొనుట జరిగినది. దీనిలో భాగంగా డాట్ 4 జి స్పెక్ట్రమ్ ఎలాట్‌మెంట్‌కు మరియు బేసిక్ పే పై పెన్షన్ కంట్రిబ్యూషన్ చెల్లించుటకు రికమెండ్ చేసి ఆర్థిక మంత్రిత్వశాఖకు పంపుట జరిగినది. ఆర్థిక మంత్రిత్వశాఖ కూడా దీనిపై

......2...,

సానుకూలంగా స్పందించి అంగీకరించే దిశగా కొన్ని వివరణలను డాట్ నుంచి కోరుట జరిగినది. త్వరలో డాట్ ది: 01.01.2007 నుండి సం॥నకు 2200 కోట్లు బి.ఎస్.ఎన్.ఎల్.కు రావలసి యున్నది అన్న విషయం తెలియపరుచును. ఈ విషయంలో మన ఎ.యు.ఎ.బి. నాయకులు ఎప్పటికప్పుడు అధికారులతో సంప్రదించుచూ ముందుకు సాగుచున్నారు. పెన్షన్ రివిజన్ను బి.ఎస్.ఎన్.ఎల్. వేతన సవరణ నుండి డీలింక్ చేయుచూ ప్రతిపాదనలను కూడా ఆర్థిక మంత్రిత్వశాఖ కు పంపుట జరిగినది. ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించుటకు ఇనిస్టిట్యూషనల్ మెకానిజంను ఏర్పాటు చేయుటకు ప్రతిపాదనలతో డాట్ ముందుకు వచ్చినది. త్వరలో ఎడిషనల్ సెక్రటరీ ఆధ్వర్యంలో మీటింగ్ జరగగలదు. కావున విషయంలో అందరూ గమనించగలరు.

**4) బి.ఎస్.ఎన్.ఎల్. పరిస్థితులు:–** బి.ఎస్.ఎన్.ఎల్. ఆర్థిక వనరులు మరియు ఆదాయం 40% తగ్గుచున్న కారణంగా కొంత ఇబ్బందికరమైన పరిస్థితులు ఉత్పన్నమగుచున్నవి. ఈ పరిస్థితుల కారణంగా కరెంట్ బిల్లులు చెల్లించుట ఆలస్యమగుచున్నది. స్టాఫ్‌కు సంబంధించి బ్యాంక్ రికవరీ, సి.సి.ఎస్. రికవరీలు మరియు జి.పి.ఎఫ్. కంట్రిబ్యూషన్స్ సకాలంలో చెల్లించలేక పోవుచున్నాము. టి.ఎ. బిల్స్ మరియు మెడికల్ బిల్స్ సెప్టెంబరు నుండి బకాయి పడిననూ వాటికి సంబంధించి ఫండ్స్ ఎలాట్ అయినవి. ఈ నెలలో అక్టోబర్ వరకూ ఉన్న బిల్స్ అన్నియు చెల్లించబడును. బి.ఎస్.ఎన్.ఎల్. ఈ పరిస్థితిని అధికమించుటక 12000 కోట్ల రూపాయలు బ్యాంక్ నుండి లోన్ తీసుకొనవలయును అని భావించుచున్నది. ఈ లోన్ మంజూరు అయినచో మార్చి వరకు మనకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. తరువాత పరిస్థితులలో మార్పులు వచ్చును మరియు గవర్నమెంట్ ప్రాజెక్టుల ద్వారా బి.ఎస్.ఎన్.ఎల్‌కు ఆదాయం లభించే అకకాశములు ఉన్నవి. తదనుగుణంగా పరిస్థితులన్నియు మార్పుచెంది బి.ఎస్.ఎన్.ఎల్.లో గణనీయమైన మార్పులు చోటు చేసుకొనును.

**5) 2019 సం॥ డైరీలు – కేలండర్స్:–** బి.ఎస్.ఎన్.ఎల్ ఆర్థిక పరిస్థితులు అంత అనుకూలంగా లేని కారణంగా ఆంధ్రా మరియు తెలంగాణ సర్కిల్స్‌లో డైరీలు ప్రింట్ చేయబడవు అని మేనేజ్‌మెంటు తెలియజేయుట జరిగినది. కనుక 2019 సం॥నకు సంబంధించి డైరీలు సప్లై ఉండదు. క్యాలండర్స్ మాత్రము సర్కిల్ యూనియన్ ద్వారా అన్ని జిల్లా యూనియన్స్‌కు పంపించుట జరిగినది.

**6) రాష్ట్ర కార్యవర్గ సమావేశములు:–** రాష్ట్ర కార్యవర్గ తదుపరి సమావేశములు 2019 జనవరి 23, 24 తేదీలలో చిత్తూరు జిల్లాలోని తిరుపతి నగరం నందు జరుగును. మన యూనియన్ ప్రధాన కార్యదర్శి కా॥ చండేశ్వర సింగ్ ఈ సమావేశమునకు హాజరై ఆల్ ఇండియా మరియు ప్రస్తుత బి.ఎస్.ఎన్.ఎల్. పరిస్థితులు భవిష్యత్తులో వివిధ అంశముల యందు మన యూనియన్ వైఖరి సవివరంగా వివరించెదరు. కావున జిల్లా కార్యదర్శులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సర్కిల్ కో–ఆర్డినేటర్స్ తప్పనిసరిగా హాజరై చర్చలలో భాగస్వామ్యులు కావలసినదిగా కోరుచున్నాను.

**7) యన్.ఇ.సి. - రిసెప్షన్ కమిటి సమావేశం - జనవరి - 6వ తేది:-** జాతీయ కార్యవర్గ సమావేశములు విజయవాడ నగరములోని 2017 అక్టోబరు 12,13 తేదీలలో సర్కిల్ యూనియన్ ఆధ్వర్యములో రిసెప్షన్ కమిటి విజయవంతముగా నిర్వహించుట జరిగినది. ఈ రిసెప్షన్ కమిటి తుది సమావేశము 2019 జనవరి 6వ తేదీన విజయవాడలోని యస్.యస్.ఏ. యూనియన్ ఆఫీసునందు జరుగును. కావున జిల్లా కార్యదర్శులు అందరూ పాల్గొనవలసినదిగా కోరుచున్నాను.

**8) 2019 జనవరి 8, 9 తేదీలలో దేశవ్యాప్త సమ్మె:–** దేశవ్యాప్తముగా జనవరి 8,9 తేదీలలో భారతదేశములోని అన్ ఆర్గనైజింగ్ సెక్టర్స్, పబ్లిక్ సెక్టర్స్ మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు సమ్మె చేయుచున్న విషయం అందరికీ తెలియును. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానములకు నిరసనగా ఈ సమ్మె జరుగుచున్నది. మన బి.ఎస్.ఎన్.లోని నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు అందరూ ఈ సమ్మెలో పాల్గొనుచున్నట్లు నాన్ ఎగ్జిక్యూటివ్ యూనియన్ల ప్రధాన కార్యదర్శులు మన సి.యం.డి.గారికి నోటీసు యిచ్చుట జరిగినది. దానిలో మన యూనియన్ కూడా ఉన్నది. కావున అందరూ ఈ సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయుటకు కృషి చేయవలసినదిగా కోరుచున్నాను.

ధన్యవాదములతో.....

ఇట్లు,

భవదీయుడు,

(సి. హెచ్. చంద్రశేఖరరావు),

సర్కిల్ కార్యదర్శి.

**ఎన్.ఎఫ్.టి.ఇ. - జిందాబాద్**

**బి.ఎస్.ఎన్.ఎల్.- లాంగ్‌లివ్**

**కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి.**